



## 'నేస్తం' నిధులు జమ

**ప్రజాశక్తి-నెల్లూరు** :అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ఈబీసీ నేస్తం అగ్రవర్ణాల్లోని పేదలకు ఎంతో తోడ్పాటునందిస్తోందని ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె నుంచి ఈబీసీ నేస్తం మూడో విడత నిధుల విడుదలను ముఖ్యమంత్రి విడుదల చేయగా, కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ గా జెడ్‌పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 45 - 60 ఏళ్ల మధ్య గల ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ కులాలకు చెందిన మహిళల ఖాతాల్లో జిల్లాలో ఇప్పటివరకు మూడు విడతల్లో ఈబీసీ నేస్తం ద్వారా సుమారు రూ.132 కోట్లు అందజేసిందన్నారు.29042 మంది లబ్ధి దారులకు రూ. 43.56 కోట్ల రూపాయల పంపిణీ మెగా చెక్కును ఆవిష్కరించారు. బిసి కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, సంచార జాతుల కార్పొరేషన్ చైర్పర్సన్ ఆసిఫా ఉన్నారు.




# టిడిపి టికెట్లు .. ఉత్కంఠకు తెర..!

తెలుగుదేశం పార్టీ రెండో జాబితా విడుదల చేశారు. టికెట్లు విషయంలో ఉన్న ఉత్కంఠకు కాస్త తెరపడింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాలుగు స్థానాలకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జాబితా ప్రకటించారు. కోవూరు నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి, కందుకూరు నుంచి ఇంటూరు నాగేశ్వరావు, వెంకటగిరి నుంచి మాజీ ఎంఎల్‌ఎ కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మీప్రియకు టికెట్లు కేటాయించారు. సర్వేపల్లి టికెట్ అంశం పక్కన పెట్టారు. టికెట్లు పంచాయతీలో టిడిపికి చిక్కులు తీరలేదు.

-కోవూరు నుంచి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
-'పోలంరెడ్డి'కి మొండి చేయి
-సర్వేపల్లిలో తేలని సీటు పేచీ


ఆనం రామనారాయణరెడ్డి (ఆత్మకూరు)


ఇంటూరి నాగేశ్వరరావు (కందుకూరు)


కురుగొండ్ల లక్ష్మీప్రియ (వెంకటగిరి)

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల అంశం చివరి దశకు చేరుకుంది. నాలుగేళ్ల పాటుపార్టీ కోసం పనిచేసిన నేతలకు కాకుండా వైసిపి నుంచి వలస వచ్చి, ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులను ఆపార్టీ రంగంలోకి దింపుతోంది. టిడిపిలోని సీనియర్ల నేతలకు ఆగ్రహం కలిగిస్తోంది. నాలుగేళ్ల నుంచి కోవూరు టికెట్ తనకేనని నిర్వహించుకున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి పార్టీ మొండిచేయి చూపించింది. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డికే కేటాయించారు. తొలి నుంచి పోటీకి తాము సిద్ధంగా లేదంటూనే తమ ప్రయత్నాలు చేశారు. చంద్రబాబు నాయుడు ఆమెకు అనుకూలంగా ఉండడంతో టికెట్ దక్కింది. ఆత్మకూరు టికెట్ విషయంలో ఉన్న ఉత్కంఠకు తెరపడింది. వెంకటగిరి నుంచి పోటీచేయాలని భావించిన ఆనం రామ నారాయణరెడ్డికి అవకాశం ఇవ్వలేదు. మాజీ ఎంఎల్‌ఎ కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె, ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ కోడలు లక్ష్మీప్రియకు కేటాయించారు. ఇప్పటికే గంగా ప్రసాద్ ఒత్తిడి కారణంగా సూళ్లూరుపేట టికెట్ను నెలవల సుబ్రమణ్యం కుమార్తెకు ఇచ్చారు. ఆనం రామనారాయణరెడ్డి మూడు నెలల పాటు టికెట్ కోసం ప్రయత్నం చేసినా చంద్రబాబు గంగా ప్రసాద్ వైపు మొగ్గుచూపారు. ఇద్దరు నేతలు రామకృష్ణ, గంగా ప్రసాద్‌లకు సంతృప్తి పరిచారు. కందుకూరు నియోజకవర్గ నుంచి తొలి నుంచి అవకాశం ఇస్తారని ప్రచారం జరిగినప్పటికీ చివరికి నాగేశ్వరావును వరించింది. ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ నియోజవర్గాల్లో సర్వేపల్లి మినహా అన్ని నియోజవర్గాలను అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గం మాత్రమే ఇటు, ఇటు తేల్చలేదు. పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టికెట్ విషయంలో చంద్రబాబు ఏ నిర్ణయమూ ప్రకటించలేదు. టిడిపి అభ్యర్థులు దాదాపు 90 శాతం ఖరారు చేశారు. నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు అసెంబ్లీ పి. నారాయణ, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి కాకర్ల సురేష్, కావలి కావ్య కృష్ణారెడ్డి, గూడూరు పి. సునీల్‌కుమార్, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, వెంకటగిరి లక్ష్మీప్రియ, ఆత్మకూరు ఆనం రామ నారాయణరెడ్డి, టికెట్లు ఖరారు చేశారు. పది మందిలో ముగ్గురు మహిళలకు కేటాయించారు. టిడిపి సీనియర్ల అసమ్మతితో రగలిపోతున్నారు. పార్టీ అధికారంలోకి వస్తుందని భావిస్తున్న క్రమంలో బయట నుంచి వలస వచ్చిన నేతలు, ఎన్ఆర్ఐలు, కొత్తవారికి కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి. టికెట్ తనదేనని ప్రచారం చేసుకున్న ఇంటూరి నాగేశ్వరావుకే దక్కింది. మధ్యలో కొత్తవారికి


కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

## ప్రజా సమస్యలపై
# సిపిఎం అలుపెరగని పోరాటం

**ప్రజాశక్తి-నెల్లూరు**

నగర నియోజకవర్గంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎంను రానున్న ఎన్నికల్లో ఆదరించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. గురువారం నగర నియోజకవర్గం పరిధిలోని 5వ డివిజన్ సత్యనారాయణపురం సెంటర్ ప్రాంతం నుంచి సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్డుల విస్తత పర్యటన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించి పెట్టిన ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అన్నారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే పనిని చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం పార్టీని నగర ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మతోన్మాద బిజెపిని , దానికి వంత పాడుతున్న స్వార్థపూరిత వైసిపి టిడిపి జనసేన లను ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు. నగర సిపిఎం కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ గత 10 రోజుల నుండి వార్డులలో విస్తత పర్యటన కార్యక్రమం చేపట్టామని అన్నారు. అన్ని ప్రాంతాలలో ప్రజలు సిపిఎంను ఆప్యాయంగా అక్కున చేర్చుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజల నమ్మకం కోల్పోయిందన్నారు. బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య మత చిచ్చులు, విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిందన్నారు. అటువంటి బిజెపితో నేరుగా టిడిపి జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపికి వంత పాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాలరాస్తు న్నాయన్నారు. రానున్న ఎన్నికలలో వామపక్షాలు, కాంగ్రెస్ కూటమిగా ప్రజల ముందుకు రాబోతున్నాయని నగర నియోజకవర్గం నుండి సిపిఎం పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. సిపిఎం కి వేసే ఓటు ప్రజాస్వామిక విలువలను కాపాడుతుందని, శాసనసభలో ప్రజా సమస్యలే అజెండాగా తమ గొంతుక వినిపిస్తుందని ప్రజలందరూ ఆలోచించి సిపిఎం ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వర రావు, షేక్ మస్తాన్ బి, జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య, నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ,చిరంజీవి,కె. ఏమేలు,కత్తి పద్మ, మూలం ప్రసాద్, చెంగయ్య, రాంబాబు, రియాజ్, శాఖా కార్యదర్శులు రవుఫ్, భాగ్యమ్మ ,ఎం. శ్రీని వాసులు, ప్రజా నాట్య మండలి కళాకారులు విజయ్ కుమార్, డప్పు సీనయ్య,పెంచలయ్య, మణికంఠ , సీనియర్ నాయకులు చాన్ బాషా, సలాం, రావుఫ్, కొండమ్మ, రెహనుమా, రిజ్వాన్, లోకానాదం ఉన్నారు.


నగర నియోజకవర్గంలో పర్యటిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం నాయకులు

# 'సోమిరెడ్డి'కి అదాని ఎఫెక్ట్..!

## బిజెపి ఒత్తిడితోనే టికెట్ ఆలస్యం - సీనియర్ నేతకు అవమానం

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టికెట్ విషయంలో కార్పొరేట్ దిగ్గజం, కృష్ణపట్నం పోర్టు అధినేత అదానీ ఏఫెక్ట్ ఉందని ప్రచారం సాగుతోంది. పార్టీలో సీనియర్ నేతకు ఇప్పటి వరకు టికెట్ ఫైనల్ చేయకపోవడంతో ఆపార్టీ నేతల్లో అనుమానం, అసహనం, ఆగ్రహం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే పలు మార్లు సర్వేపల్లిలో ఒటమి పాలైన చంద్రమో హన్‌రెడ్డి గత కొంత కాలంలో నియోజకవర్గంలో తానే అభ్యర్థినంటూ తిరుగుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఓటమి చెందిన ఆయన స్థానంలో కొత్తవారికి అవకాశం ఇస్తారని ప్రచారం జరిగింది. ఆ క్రమంలోనే ఇటీవల ఆనం రామ నారాయణరెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, పి. రూప్‌కుమార్‌యాదవ్ పేరుతో సర్వే నిర్వహించారు. కృష్ణపట్నం పోర్టు విషయంలో కొద్ది రోజులుగా చంద్రమో హన్‌రెడ్డి ఆందోళన నిర్వహిస్తున్నారు . కంటైనర్ టెర్మినల్ తరలిపోవడంతో దానిని కొనసాగించాలని పోరాటం చేస్తున్నారు. అన్ని రాజకీయపార్టీలను కలుపుకుంటున్నారు. అదానీ యాజమాన్యం బిజెపి నేతల ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పోర్టు విషయంలో దూకుడు వద్దని చంద్రబాబు నాయుడు ఇటీవల చంద్రమోహన్‌రెడ్డికి చెప్పినట్లు సమాచారం. మళ్లీ ఆయన పోర్టువద్దకు వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన టికెట్ విషయంలో ఆదానీ ప్రబావం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే సోమిరెడ్డి టికెట్ విషయాన్ని పక్కన పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీలో సీనియర్ నేతను పక్కన పెట్టి, వైసిపి నుంచి వచ్చినవారు.,ఎన్ఆర్ఐలు, కొత్తవారికి టికెట్లు కేటాయించారు ఆయన విషయం ఇలా వ్యవహరించడంతో ఆపార్టీ నేతలు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో నగదు ఖర్చు చేయలేరని ప్రచారం చేస్తున్నారు. సర్వేపల్లి టికెట్‌ను అదానీ కంపెనీకి ఇబ్బందులు లేకుండా బిజెపికి కేటాయిస్తారనే ప్రచారం సాగుతోంది. చంద్రమోహన్‌రెడ్డిని పోర్టు వ్యవహారంలో జోక్యం చేసుకోకుండా షరతులు విధించి చివరి క్షణంలో టికెట్ ఇస్తారని ఆపార్టీ నేతలంటున్నారు. బిజెపికి ఇస్తారా చంద్రమోహన్‌రెడ్డికే చివర్లో ఇస్తారో చూడాలి.


అదాని కృష్ణపట్నం పోర్టులో సెక్యూరిటీ సిబ్బందితో సోమిరెడ్డి వాగ్వాద దృశ్యం



## మార్క్స్‌కు ఘన నివాళి

**ప్రజాశక్తి-కందుకూరు :** కార్లమార్క్స్ 14వ వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ కార్లమార్క్ రచనలు ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తాయన్నారు. నేటి గ్లోబల్ ప్రపంచంలో దోపిడీ పెట్టుబడి దారి వ్యవస్థ పేదవాడిని మరింత పేదవాడిగా చేస్తూ ధనికుడ్ని మరింత ధనికుడిగా చేస్తున్నాయన్నారు.కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ ,నాయకులు మద్దసాని లక్ష్మీనారాయణ, హుస్సేన్, నత్త రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరు మాధవరావు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## టిడిపిలో పలువురు చేరిక

**ప్రజాశక్తి - నెల్లూరు సిటీ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శించారు. నెల్లూరు నగరంలోని గోమతినగర్ క్యాంప్ కార్యాల యంలో ఆయన సమక్షంలో నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు గురువారం టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన యువ కులకు నారాయణ కండువా కప్పి సాద రంగా ఆహ్వానించారు. ఆయన మాట్లా డుతూ రాష్ట్రాభివద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం గతంలో పరిపాలన సాగిం చిందన్నారు.



**కోటంరెడ్డి సమక్షంలో..** వైసిపి ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందని.. నిత్యవసర సరుకులు పెరగడంతో పాటు కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయని నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, సిరి గార్డెన్స్ కు చెందిన వేగూరు సురేంద్ర రెడ్డి వారి అనుచరులు రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో రూరల్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపిలో చేరారు. క్లస్టర్ ఇంఛార్జి పఠాన్ సాబీర్ ఖాన్, మేకల అనిల్, మేకల హరి, మనుబోలు రామ్మో హన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మనుబోలు శ్రీధర్ రెడ్డి, హుస్సేన్, అజీజుల్లా ఉన్నారు.



## జాతీయ భద్రతా వారోత్సవాలు

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :** భద్రత విషయంలో ఎస్ఈఐఎల్ ఎ నర్జీ కంపెనీ లిమిటె డ్ ఇతర కంపెనీ లకు రోల్మోడల్ గా నిలుస్తోందని ఎపి జెన్కో (ఎస్డిఎస్టి పీఎస్) (ఓఅండ్ ఎం) చీఫ్ ఇంజినీర్ కె. సుధీర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని ఎస్ఈఐఎల్ ఎనర్జీ కంపెనీలో 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఈ ఐఎల్ సిఈఓ రాఘవ్ త్రివేది అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు సుధీర్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉద్యో గులు, కార్మి కులు, ప్రజల భద్రత, ఆ రోగ్య రక్షణ తమ జీవితంలో భాగంగా నిర్వర్తిం చుకొనే లా అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్స వాల ముఖ్య ఉద్దేశ్యం అని అయన తెలిపారు. ఎస్.ఇ.ఐ.ఎల్. ఎనర్జీ (ఓ అండ్ ఎం) హెడ్ సునీల్ కుమార్ గుప్తా, వి భాగాధిపతులు (హెచ్ఓడిలు), ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ కార్యాలయం ప్రారంభం

**ఉలవపాడు :**ఉలవపాడు లో గురువారం ఉద్యానవన శాఖ కార్యాలయం రైతు భరోసా కేంద్రం 2 లో ఏర్పాటు చేసినట్లు ఉద్యాన శాఖ అధికారి బి. జ్యోతి తెలిపారు. రైతులు మామిడి, సపోటా కూరగాయల సంబంధించిన సమాచారం కోసం 79 95 086 930 నెంబరుకు సంప్రదించాలన్నారు.

# సిఎఎ అమలును నిలిపివేయాలి

## నేడు వామపక్షాలు, పజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**ప్రజాశక్తి-నెల్లూరు** :దేశవ్యాప్తంగా బిజెపి సిఎఎను అమలు చేస్తామంటూ ప్రకటించిందని, దీనిని వామపక్షపార్టీలైన సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) పార్టీలు, పౌరహక్కుల సంఘం, ఆవాజ్, ఇన్సాఫ్, ప్రజాసంఘాలు సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాయని, సిఎఎ రద్దు చేసేంత వరకు తాము పోరాటం చేస్తామని ఆయా పార్టీలు, సంఘాల నేతలు ప్రకటించారు. గురువారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), పౌర హక్కుల సంఘం,ఆవాజ్ , ఇన్సాఫ్ ప్రజా సంఘాల సం యుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా సిఎఎని ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు. 2019 డిసెంబరు 11వ తేదిన అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తూన్నప్పటికీ మూజువాణి ఓటింగ్ విధానంతో ఈ బిల్లును ఆమోదింపచేశారన్నారు. దేశ వ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, మైనార్టీ సంస్థలన్నీ వ్యతిరేకించి పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సమయంలో కేంద్రప్రభుత్వం పౌరసత్వ బిల్లును వెనుకకు తీసుకుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు దేశాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నా యన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెజారిటీగా ఉన్న హిందువుల ఓట్లను సొంతం చేసుకొనేందుకు సిఎఎ బిల్లును తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుం దన్నారు. ప్రధా నంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘని స్తాన్ ప్రాంతాల నుంచి వచ్చే సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులకు మాత్రం దేశ పౌరసత్వం ఇస్తామని, తమిళనాడు , నేపాల్ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి దేశ పౌరసత్వం ఇచ్చేది లేదని, కేవలం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని బిల్లును అమలు చేసేందుకు కేంద్ర ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష హెూదాలో ఉన్న టిడిపి, అధికాపక్షంగా ఉన్న వైసిపి మాత్రం ఈ బిల్లు అమలును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటన చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఉన్న మైనార్టీలు అభద్రతా భావంతో ఉన్నారని,వారికి అండగా వామపక్షపార్టీలు, కాంగ్రెస్ పార్టీలు నిలుస్తా యన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బిజెపి మత రాజకీయాలు చేస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సిపిఐ నాయకులు సిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టిడిపి, వైసిపి రెండు కూడా ఆంధ్ర రాష్ట్రంలో సి ఏఎ అమలు చేయం అంటూ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేని పక్షంలో తాము ప్రజల పక్షంగా ఉండి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవు తామన్నారు.పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఏఏ కి వ్యతిరేకంగా నేడు నగరంలోని ఏబీఎమ్ కాంపౌండ్ నుండి వి ఆర్ సి సెంటర్ వరకు వామపక్షపార్టీలు , లౌకిక ప్రజాతంత్ర శక్తులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నా మన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని సీఏఏ కి వ్యతిరేకంగా తమ నిరసన తెలియజే యాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అజీజ్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

## కందుకూరు టిడిపి అభ్యర్థిగా 'ఇంటూరి' ఖరారు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా ఇంటూరు నాగేశ్వరరావును టిడిపి అధిష్టానం గుర్వారం ప్రకటించింది. ఈ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిత్వంపై నెలరోజులుగా శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. తొలిజాబితాలో ఇంటూరికి అభ్యర్థిత్వం లభించకపోవడంతో ఎన్నికల బరిలో ఎవరు నిలుస్తా రోనేదానిపై ఊహాగా నాలు నెలకొన్నాయి. మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావు తోపాటు సరికొత్త నేత కోటపాటి జనార్ధన్‌రావు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. మధ్య మధ్యలో వైసిపి ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి పేరు కూడా బలంగా వినిపించింది. తమ నేతను ఎన్నికల బరిలోకి దిగాలని టిడిపి, భారతీయ జనతా పార్టీలు వేర్వేరుగా ఆహ్వానాలు పంపిస్తున్నాయని మహీధర్ రెడ్డి అనుచరులు ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలోనే వైసిపికి చెందిన కొందరు కార్యకర్తలు ఈ నియోజకవర్గ కొత్త నేతగా పార్టీ అధిష్టానం ప్రకటించిన బుర్రా మధుసూదన్ యాదవ్‌కు దూరంగా ఉంటూ వచ్చారు. ఇప్పుడు సైకిల్ అభ్యర్థతం ఇంటూరి నాగేశ్వరరావుకు ఖరారు కావడంతో వైసిపిలోని అసమ్మతి వాదులు ఎటువైపు అడుగులు వేస్తారనేది చూడాలి. గుడ్లూరు, ఉలవపాడు మండలాలకు చెందిన కొందరు అసమతి నేతలు ఇప్పటికే టిడిపితో ఆంతరంగికంగా మంతనాలు సాగిస్తున్నారు. మహీధర్‌రెడ్డికి ఇక ఏ పార్టీ నుంచి అభ్యర్థుత్వం లేదనే విషయం తెలిసి పోవడంతో ఆయన అభిమానులు ఏ వైపు వెళ్తారనేది చూడాలి. వైసిపిలోని అసమ్మతి వాదుల్లో అత్యధికులు ఓటర్ల బలగం పెద్దగా లేనివారే అయినా మహీధర్ రెడ్డి ఆశీస్సుల వల్లనే అలాం టివారు నాయకులుగా చలామణి అవుతున్నారు.



## 'నారాయణ'లో ప్రత్యేక కిడ్నీ చెకప్

**ప్రజాశక్తి-నెల్లూరు** :ప్రపంచ కిడ్నీ వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ వైద్యశాల యాజమాన్యం సహకారంతో 30 రోజుల పాటు ప్రత్యేక కిడ్నీ చెకప్ ప్యాకేజిని అమలు చేస్తు న్నట్లు ఆ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నారాయణ వైద్యశాలలో ప్రపంచ కిడ్నీ వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకర్ల సమావేశం నిర్వహించారు. నారాయణ వైద్యశాల నెఫ్రాలజి విభాగాధిపతి డాక్టర్ కొల్లా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులతో బాధపడటం కంటే అవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచి దన్నారు. కిడ్నీలు చూసేందుకు పిడికెడంత ఉన్న ప్పటికీ వాటి పని తీరు మాత్రం అధికంగా, అద్భుతంగా ఉంటుందన్నారు. రక్తంలోని వ్యర్థాలను వడపోసి మూత్రం రూపంలో బయటకు పంపుతాయని, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరానికి అవసరమైన విటమిన్-డి కిడ్నీలలోనే తయారు చేసుకోవడం, శరీరానికి అవసరమైన నీరు, లవణాలను సమతుల్యంగా ఉంచడంలో కీలక భూమికను పోషిస్తాయన్నారు. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన కిడ్నీల గురించి జాగ్రత్తలు తీసుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2006 నుంచి ప్రతి సంవత్సరం మార్చి నెల రెండో గురువారంను 'కిడ్నీ దినోత్స వం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుం దన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టరు సాదినేని రాఘవేంద్ర మాట్లాడుతూ జింక్ ఫుడ్ తినడం, అధికంగా ఉప్పుకలిగిన పదార్థాలను తీసు కోవడం, నొప్పి నివారణ మందులను ఇష్టానుసారం వాడటం, మాంసాహారం, చక్కెర పదా ర్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్ర పిండాలు దెబ్బతింటాయన్నారు. జీవనశైలిలో ప్రతిరోజూ వ్యాయామం చేయడం, తగినంత నీరు తాగడం, సరైన నిద్ర వంటి అలవాట్లతో కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చున్నారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి ప్రపంచ కిడ్నీ వ్యాధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కిడ్నీ చెకప్ ప్యాకేజిని యాజమాన్యం సహకారంతో అందుబాటులో ఉంచామని, ఈ ప్యాకేజి అధిక రక్తపోటు గల వారు, మధుమేహం ఉన్నవారు, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, యూరిన్ మైక్రో అల్బుమిన్, ర్యాండమ్ ప్లాస్మా గ్లూకోజ్, సీరమ్ క్రియాటినిన్, సీరమ్ ఎలక్ట్రోలైట్స్, అల్ట్రాసౌండ్ అబ్డామిన్, నెఫ్రాలజిస్ట్ కన్సల్టేషన్తో కలిపి సుమారు రూ.2500/- విలువగల పరీక్షలను కేవలం రూ. 999/- లకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చివరగా ప్యాకేజీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.




# ఎన్నికల్లో మహీధర్‌రెడ్డి పోటీచేయాలి

## అభిమానుల తీర్మానం

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు శాసనసభ నియోజకవర్గం నుంచి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డి పోటీలో ఉండాలని బుధవారం స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగిన మానుగుంట అభిమానుల సమావేశం తీర్మానించింది. కందుకూరు వైసిపి శాసనసభ్యులుగా మానుగుంట మహీధర్ రెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి మహీధర్ రెడ్డి కి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆయన నిర్ణయం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. వైసిపి బుర్రా మధుసూదన్ యాదవ్ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మహీధర్ రెడ్డి అభిమానులు అయోమయంలో పడ్డారు. ఎవరికి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలనే విషయంపై ఆయన తేల్చి చెప్పలేదు.దీంతో ఆయన అభిమానులు ప్రతి మండలంలో సమావేశాలు నిర్వహించి మహీధర్ రెడ్డి నిర్ణయం మేరకు నడుచుకోవాలని చెపుతున్నారు. కందుకూరులో జరిగిన సమావేశంలో కూడా అనేకమంది మహీధర్ రెడ్డికి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ అభ్యర్థిత్వం ఇవ్వకపోడాన్ని ఆయన నిరసించారు. ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు వున్న మానుగుంట కుటుంబానికి తమ అందరం అండగా ఉంటామ న్నారు. జగన్మోహన్ రెడ్డి మహీధర్ రెడ్డి కి టికెట్ ఇవ్వకుండా అవమానిం చినప్పటికీ ఆయన ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచేతడం ఏంటని పలువురు వ్యక్తులు సమావేశంలో మాట్లాడారు. నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి అయినా ఓడిపోతారేమో కానీ కందుకూరులో మహీధర్ రెడ్డి పోటీ చేస్తే మాత్రం ఓడిపోయే ప్రసక్తే లేదని సమావేశంలో కొందరు వ్యక్తులు చెప్పారు. మహీధర్ రెడ్డి అభిప్రాయాన్ని వెంటనే వెల్లడించాలని ఆయన వెల్లడించకపోతే నాయకులు కార్యకర్తలు వెల్లడించే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు. గేరా మనోహర్, గుర్రం సింగయ్య ,ఆర్ బ్రహ్మానందం ,ఖాదర్ భాష, దండే శ్రీను, పాలేటి కోటేశ్వరరావు, కోటా నరసింహం, చింతలపూడి మోహన్ రావు, గుల్ల శీను, ధామా వెంకటేశ్వర్లు ఉన్నారు.



## 'ఇంటూరి'కి ఘన స్వాగతం

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావును అధిష్టానం ప్రకటించిన తర్వాత ఆయన విజయవాడ నుంచి కందుకూరు వస్తున్న సందర్భంలో కార్యకర్తలు భారీగా ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. బాణాసంచా మోతలతో పాటు ఆయనకు శాలువాలు కప్పి సత్కరిం చడంతోపాటు భోకేలతో స్వాగతం పలికారు. కందుకూరు పట్టణంలోని దేశ నాయకుల విగ్రహాలకు నాగేశ్వరరావు తన కార్యకర్తలతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు పేరు అధిష్టానం ప్రకటించిన వెంటనే కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది. టిడిపి కార్యకర్తలు, నాయకులు నాగేశ్వరరావు వెంట నడుస్తూ వచ్చారు .కందుకూరు పట్టణంలో నాగేశ్వరరావు తో పాటు ఆయన సతీమణి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అమలు చేయబోయే పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించడానికి కషి చేస్తున్నారు. ఇప్పటికే మూడు దఫాలు ఇంటింటికి వెళ్లడం జరిగింది. ఆయన సతీమణి సౌజన్య మహిళలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం సాగిస్తున్నారు .ఈ నేపథ్యంలో నాగేశ్వరరావు పేరు అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించడంతో కార్యకర్తల్లో ఎక్కడలేని ఉత్సాహం కనిపించింది.




## కిడ్నీ వ్యాధులపై అప్రమత్తం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : కిడ్నీ వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శేషా రత్నం అన్నారు. కిడ్నీ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధులపై గురువారం జరిగిన వరల్డ్ కిడ్నీ డే వేడుకలు లో డాక్టర్ శేషా రత్నం మాట్లాడారు. అపోలో డయాలసిస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కిడ్నీ వ్యాధులు వచ్చిన తర్వాత, రాకుండా ఉండేందుకు వైద్యులు పలు సూచనలు చేశారు. కిడ్నీ మార్పిడి అనివార్యమైతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, కిడ్నీ దానం చేసే వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, కిడ్నీ అవసరమైన రోగి పరిస్థితులపై వివరించారు. తాజా ఆహారాన్ని తీసుకుంటే కిడ్నీ వ్యాధులను చాలా వరకూ జయంచవచ్చున్నారు. విపరీతంగా మందులు వాడితే ఆ ప్రభావం కిడ్నీలపై పడు తుందన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషా రత్నం, ఆర్ఎంఒ ఉషా సుందరి, ఏ ఓ శ్రీనివాసులు రెడ్డి, ఆఫీస్ మున్వర్, కృష్ణ కుమారి, డాక్టర్ సనీశ్ రెడ్డి, కిడ్నీ యూనిట్ మేనేజర్ కె.రవిరాజు, తదితరులు వేడుకల లో ప్రసంగించి కిడ్నీ వ్యాధుల నివారణ, జాగ్రత్తల గురించి వివరించారు.కొందరు దీర్ఘకాల రోగులు కూడా ప్రసంగించారు.


మాట్లాడుతున్న డాక్టర్ శేషారత్నం

## క్రీడలు చదువుకు ఆటంకం కాదు..

**ప్రజాశక్తి-కోవూరు**: ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి చదువుతో పాటు ఆటల పట్ల దృష్టి సారిస్తే మానసిక పరిపక్వతతో పాటు చురుకుతనం ఉంటుందని, వీటి ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి తెలిపారు. మండలంలోని గుమ్మళ్లదిబ్బ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పులిగొండ్ల దీక్ష ఇటీవల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికై జాతీయ స్థాయి పోటీల్లో చత్తీస్‌ఘడ్‌లో పాల్గొన్నారు. ఈ మేరకు గురువారం దీక్షకు పాఠశాల క్రీడాప్రాంగణంలో యాజమాన్యంతో పాటు గ్రామస్తులు కూడా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, పీఈటీ అజయ్, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేలా దృష్టి సారించారని తమ పాఠశాల పేరు జాతీయ స్థాయిలో నిలిపేందుకు వీరు చేసిన కృషి ఇతరులకు స్ఫూర్తిదాయ కమన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ తమ సర్వీసుల్లో ఇప్పటికే అధిక సంఖ్యలో విద్యార్థులను క్రీడాకారులుగా తయారు చేసి క్రీడా కోటాలో అనేక మంది ఉద్యోగాలు కూడా పొంది ఉన్నారన్నారు. క్రీడలు చదువుకు ఎప్పుడూ ఆటంకం కాదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల దృష్టి సారిస్తే వారిలో చురుకుదనం కూడా గణనీయంగా పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థిని దీక్ష ప్రత్యేకంగా పట్టుదలతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఈ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్‌రావు, విద్యాకమిటీ చైర్మన్ పి. స్వప్న, గ్రామ దత్తత నాయకుడు పముజుల సుధాకర్, శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. అనంతరం దీక్షకు ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉ పాధ్యాయులు మల్లికార్జున్‌రావు దీక్షకు ప్రోత్సాహక నగదు బహుమతి రూ.5వేలు అందజేశారు. గ్రామ దత్తత నాయకుడు సుధాకర్ రూ.3 వేలు, శ్రీని వాసులు రూ.2 వేలు . ఇతర ఉపాధ్యాయులు కూడా దీక్షకు ప్రత్యేక ప్రోత్సాహక నగదు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

## రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేత

**ప్రజాశక్తి-కోవూరు**: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే అందుతున్నాయని, ఇది ఒక చరిత్ర అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం కోవూరు సచివాలయం పరిధిలో జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన చేయించి ఆ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే 'జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే దక్కేవన్నారు. దీంతో పాటు పింఛన్లు పొందేందుకు గంటల తరబడి ఎండలో వేచి ఉండాల్సిన దుస్థితి ఉండేది. అటువంటి వాటిని పూర్తిగా మార్చివేసి అర్హత ఉంటే చాలు పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యమన్నారు. కాకుండా ప్రతి నెలా 1వ తేదీ వేకువజామునే వలంటీర్లు తలుపు తట్టి మరీ పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం ద్వారా ఏదో విధంగా లబ్ధి చేకూరిందని దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డినెడ్డి ధైర్యంగా ఒక మాట చెప్పారని, ఈ ప్రభుత్వం ద్వారా మీకు లబ్ధి కలిగి ఉంటే ఆ.. నన్ను ఆశీర్వదించమని చెప్పడం ఆయన పనితనానికి నిదర్శమన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని మహిళలు ఆలోచించి పనిచేసే ప్రభుత్వానికి స హకరించా లన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయలు పలు సూచనలు చేశారు. అనంతరం 325 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

**ప్రజాశక్తి-కోవూరు**: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నియమావళిని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తప్పక పాటించాలని ఎంపీడీఓ శ్రీరామాంజనేయులు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పంచాయతీల సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ' అమల్లోకి వచ్చిన తర్వాత వాటిని తూచా తప్పకుండా గ్రామాల్లో పాటించా లన్నారు. అదేవిధంగా పంచాయతీ అభివృద్ధికిగానూ ఇంటి పన్ను, కుళాయి పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి నాగూర్‌వలి పంచాయతీల వారీగా ప్రగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

## నేడు ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి-వరికుంటపాడు**: స్థానిక తహశీల్దార్ కార్యాలయం పక్కన శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరగనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గర్భిణులకు, బాలింతలకు సూచనలు

**ప్రజాశక్తి-వరికుంటపాడు**: మండలంలోని తూర్పు కొండ రెడ్డి పల్లిలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్త పి.తిరుపతమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు నాగిరెడ్డి అంగన్వాడి కార్యకర్తలు ఎస్.కె రజియా, బి. శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. 9 నుంచి 23 వరకు ప్రతి అంగనవాడీ కార్యాలయాల్లో నిర్వహిస్తామన్నారు.


బాలింతలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## 315పొగాకు బేళ్లుకొనుగోలు

**ప్రజాశక్తి-మర్రిపాడు** :మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 326పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకు వచ్చారు.వీటిలో 315పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలు వల్ల1బేలును సిఆర్ చేశారు.అధిక బరువుతో ఉన్న10పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట, కనిష్ట ధరలు 230 రూపాయలు. సగటు ధర230నమోదు కాగా, వేలంలో 13మంది కంపెనీ వ్యాపా రస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

# పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### కాంగ్రెస్,వామపక్షాలు డిమాండ్

ప్రజాశక్తి-కావలిరూరల్

పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్,వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల మధ్యన మతం పేరుతో చిచ్చుపెట్టే బిజెపి విధానాలను వ్యతిరేకించాలన్నారు.పౌరసత్వ సవరణ చట్టం రద్దు చేయాలని గతంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఉద్యమం నడిచిందని దాంతో వెనక్కు తగ్గిన కేంద్రం ఇప్పుడు ఎన్నికలవేళ మరలా అమలు చేస్తానని ప్రకటన చేయడం కేవలం హిందువుల ఓట్ల కోసమేనని అన్నారు.బిజెపి ప్రభుత్వానికి ప్రజలకు పౌరసత్వం ఇవ్వడం కంటే మతం పేరుతో ఓట్లు దండుకునే దానికే ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.గత సంవత్సరం వివిధ దేశాల నుంచి వచ్చిన హిందువులకు పౌరసత్వం ఇవ్వకపోవడంతో వారు దేశం విడిచి వెళ్లారని ఇతర దేశాల నుంచి వచ్చిన ముస్లిములకు, తమిళులకు పౌర సత్వ సవరణ చట్టం ఉపయోగ పడదన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం ఈ దేశ వారసులైన ముస్లిములను , దళితులను ,ఆదివాసీలను మహిళలను విదేశీయులుగా ఖాందేసికులుగా మార్చివేసి రెండో తరగతి పౌరులుగా మార్చి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ముందుగా ఓటు హక్కు తీసేయడం ఆస్తి హక్కు తీసేయడం జీవించే హక్కును కాలరాయడం అంతి మంగా వారందరినీ కాన్సన్ట్రేషన్ క్యాంపుల్లో బందీలుగా చేయడం జరుగుతుందన్నారు. పౌరసత్వ సవరణ చట్టం అమలు చేస్తామని, ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి పౌరసత్వం ఇస్తాం అంటున్న బిజెపి గత తొమ్మిది ఏళ్లలో 12 లక్షల పైగా భారతీయులు పౌరసత్వం వదులుకొని ఇతర దేశాలకు ఎందుకు వలస పోయారో చెప్పాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు,దేశ సార్వభౌమత్వానికి ప్రమాదంగా ఉన్న పౌరసత్వ సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో బిజెపికి వంత పాడుతూ రాష్ట్ర ప్రయోజనాల దెబ్బతీస్తున్న తెలుగుదేశం, జనసేన, వైసిపిని ఓడించాల న్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చింతాల వెంకట్రావు, సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కె.నాగరాజు, బలిజెపల్లి వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

## న్యాయశాస్త్రంపై అవగాహన

**ప్రజాశక్తి-కావలి**: సమాజంలో విద్యార్థులు, యువత న్యాయ శాస్త్రంపై అవగాహన పెంచుకొని న్యాయాన్ని, ధర్మాన్ని రక్షించాలని వక్తలు కోరారు. కావలి జిల్లాప రిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి మాట్లాడుతూ చట్టాలు పట్ల ప్రాథమికంగా అవగాహన పెంచుకొని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ముఖ్యంగా విద్యాహక్కు, వినియోగదారుల రక్షణ, సమాచార హక్కు చట్టాలు, లోక్ అదాలత్ విశిష్టత పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి న్యాయవాదులు గా రావాలని కోరారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జగన్మో హన్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బాలబాలికలు వివిధరంగాల్లో ఎదిగి దేశప్రగతికి తోడ్పడాలని కోరారు. కార్యక్రంలో ఉపాధ్యాయులు పి.బి.ఇ. రాణి, విశ్రాంత ఉద్యోగి జి.తిరుపతి స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాల కొండారెడ్డి

## వైసిపిలో పలువురు చేరిక

**ప్రజాశక్తి-మర్రిపాడు**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసిపిలో చేరికలు జరుగుతున్నాయని శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మర్రిపాడు మండలం, బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో సింగనపల్లికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వీరిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని, రానున్న ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని సూచించారు.


యూనిఫామ్ అందజేస్తున్న దృశ్యం

## ఫైర్ సిబ్బందికి దుస్తులు అందజేత

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పని చేసే ఫైర్ సిబ్బందికి సహాయపడడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ ప్రణీత్ చౌదరి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోనే విపత్తులఅగ్నిమాపక కేంద్ర(ఫైర్ స్టేషన్) సిబ్బందికి శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎండి డాక్టర్ జాగర్లమూడి.ప్రణీత్ చౌదరి యూనిఫాంలను అందజేశారు. అగ్నిమాపక కేంద్రంలోని సిబ్బంది అందరికీ యూనిఫాం అందించిన తర్వాత ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో అగ్ని ప్రమాద సమయంలో ఫైర్ శాఖ సిబ్బంది ఎంతో కష్టపడుతూ పనిచేస్తుంటారని వీరికి తమ వంతు సహాయం చేయడం తనకి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో వీరికి ఎటువంటి సహాయం అవసరమైన తాను చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన నెల్లూరు అగ్నిమాపక కేంద్రం జూనియర్ అసిస్టెంట్ షేక్. షరీఫ్ మాట్లాడుతూ తమ కార్యాలయ సిబ్బందికి యూనిఫాం అందించిన డాక్టర్ ప్రణీత్ చౌదరి ఉద్యోగులు ఇతర సిబ్బంది తరఫున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కుమార్, వైసీపీ నాయకులు తోడేటి అశోక్, ఆది, రహీం, సమీ, ఫైర్ ఆఫీసర్ రమేష్ బాబు, లీడింగ్ ఫైర్ మాన్ సుధాకర్ రావు, శ్రీనివాస్ ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## పరీక్ష సామగ్రి పంపిణీ

**ప్రజాశక్తి-కలిగిరి**

పదో తరగతి విద్యార్థులకు అవసరమైన వస్తు సామగ్రిని జనసేన నియోజకవర్గ నాయకుడు నీలి ఓబయ్య గురువారం పంపిణీ చేశారు. స్థానిక మోడల్ స్కూల్లో 10వ తరగతి జరిగే విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి విద్యార్థులు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మోడల్ స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. పెన్నులు, అట్టలు వస్తు సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శీను, కోసూరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలిరూరల్**

మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో జెడ్‌పి హైస్కూల్లో 10, 9వ తరగతి చదువుతున్న బాలబాలికలకు సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి నారాయణరావు పంపిణీ చేశారు. అనంతరం నారాయణ రావు మాట్లాడుతూ మంచి సత్ప్రవర్తనతో, మంచి మార్కులతో మంచి భవిష్యత్తు సంపాదించి ,గ్రామానికి చదువు చెప్పిన అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి మంచి భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఒక ప్రోత్సాహంగా ప్రతి సంవత్సరం పరీక్ష సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ చిగురుపాటి లక్ష్మీనారాయణ, మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

**In the Court of the I Addl. Junior Civil Judge : Nellore**

**O.S.No. 1134 / 2022**

**M/s. Andhra Pragathi Grameena Bank,** (Erstwhile Pinakini Grameena Bank), Rep. by its **Branch Manager,** Ramachandrapuram Branch, Ramachandrapuram, Nellore. - Plaintiff

Vs

**Vanneboina Subhashini** - Defendant

**Notice**

To,
**Vanneboina Subhashini,**
W/o **Kotaiah,**
R/o Door No.7-1-230, Wood House Sangam, Stonehousepet, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే28-03-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**J.Rama Mohan,** B.Com., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

**In the Court of the IV Addl. District Judge : Nellore**

**O.S.No. 51 / 2018**

**Modegunta Sanjeevaiah** - Plaintiff

Vs

**1. Modegunta Ramachandraiah** and 4 others - Defendants

**Notice**

To,
**D5. Bheemathati Seetharavamma,**
W/o **Prabhakar Rao,** residing at D.No. 24/2/239, Neelagiri Sangam, Mulapet, Nellore City.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్థిని భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-03-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**వి.నరసింహారావు,** బి.ఏ., ఎల్.ఎల్.బి.,
**జె.శివయ్య,** బి.ఏ., ఎల్.ఎల్.బి.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

**శ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P.No.53/2023**

**O.S.No.517/2021**

**కెనరా బ్యాంక్ మొగిలిచర్ల బ్రాంచ్** Rep.by **బ్రాంచ్ మేనేజర్, మొగిలిచర్ల** ...DHR/Plaintiff

Vs

**ముప్పా మల్లిఖార్జున రావు** ... JDR / Defendant

**నోటీసు**

To,
**ముప్పా మల్లిఖార్జున రావు,** S/o **మాలకొండయ్య,**
R/o. D.No.5-50 పెద్ద లాట్రిపి గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు అమలు దావా పిటిషన్‌లో ఆర్డరు 21 రూలు 37 C.P.C. ప్రకారము J.D.R. అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **20-03-2024** **వ తేదీన** వాయిదా వేసియున్నందున ఆరోజు **ఉదయం గం॥ 10-30 లకు** స్వయముగా గానీ అడ్వకేటు ద్వారా కానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున మీ కేసు తీర్మానించబడును.

ఇట్లు
**బెజవాడ క్రిష్ణయ్య చౌదరి**
అడ్వకేట్
కందుకూరు - 523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**In the Court of the III Addl. District Judge : Nellore**

**I.A.No.705/2023**

**A.S.No.15/2023**

Smt. **Attaluri Nagalakshmi** - Appellant / Plaintiff

Vs

**1. R.Sennakesavan**
**2. R.Seetharaman**
**3. C.Sathyabhama**
**4. C. Alexander**
**5. Velagapudi Mallikarjuna Rao**
**6. Velagapudi Chandra Sekhar** (Died)
**7. Velagapudi Siva Kumar**
**8. Velagapudi Lalitha Bhavani** - Respondents / Defendants
**9. Velagapudi Radha Kumari** - Proposed party / Respondent

**Notice to 9th Respondent**

**Velagapudi Radha Kumari,** W/o Late **Velagapudi Chandra Sekhar,** 3rd Floor, Tulasi Residency, Muthukumar Road, Ramamurthy Nagar, Nellore-3.

పై నెంబరున అప్పిలెంట్/ వాది పై అప్పీలులో 6వ రెస్పాండెంట్ అయిన వెలగపూడి చంద్రశేఖర్ చనిపోయి నందున ఆయన వారసునిగా మిమ్మల్ని (9వ రెస్పాండెంట్‌గా) చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-03-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**S.V.M.K.V.Prasad Rao,** B.Com., L.L.B.,
అప్పిలెంట్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

**In the Court of the III Addl. District Judge : Nellore**

**I.A.No.704/2023**

**A.S.No.15/2023**

Smt. **Attaluri Nagalakshmi** - Appellant / Plaintiff

Vs

**1. R.Sennakesavan**
**2. R.Seetharaman**
**3. C.Sathyabhama**
**4. C. Alexander**
**5. Velagapudi Mallikarjuna Rao**
**6. Velagapudi Chandra Sekhar** (Died)
**7. Velagapudi Siva Kumar**
**8. Velagapudi Lalitha Bhavani** - Respondents / Defendants
**9. Velagapudi Radha Kumari** - Proposed party / Respondent

**Notice to 9th Respondent**

**Velagapudi Radha Kumari,** W/o Late **Velagapudi Chandra Sekhar,** 3rd Floor, Tulasi Residency, Muthukumar Road, Ramamurthy Nagar, Nellore-3.

పై నెంబరున అప్పిలెంట్/ వాది పై అప్పీలులో 6వ రెస్పాండెంట్ అయిన వెలగపూడి చంద్రశేఖర్ చనిపోయి నందున ఆయన వారసునిగా సమయానికి చేర్చనందున అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-03-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**S.V.M.K.V.Prasad Rao,** B.Com., L.L.B.,
అప్పిలెంట్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - భీమవరం

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.05/2024** **టెండరు ప్రకటన** తేది: **12-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, భీమవరం గ్రామ పంచాయతీ నందు 2024-2025 సం॥నకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 18-03-2024 న భీమవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనివివరములు | పోస్టులు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | స్వీపరు | 3 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 2. | టర్న్‌కాక్ | 2 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 4. | PWS స్కీం వాచ్‌మెన్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |

సం/- **సిహెచ్.లక్ష్మీలత, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - భీమవరం**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - చాకిచర్ల

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.03/2024** **టెండరు ప్రకటన** తేది: **12-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, చాకిచర్ల గ్రామ పంచాయతీ నందు 2024-2025 సం॥నకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 18-03-2024 న చాకిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనివివరములు | పోస్టులు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | టర్న్‌కాక్ | 2 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 2. | స్వీపరు | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |

సం/- **వి. అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - చాకిచర్ల**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - ఆత్మకూరు

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.03/2024** **టెండరు ప్రకటన** తేది: **12-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయతీ నందు 2024-2025 సం॥నకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 18-03-2024 న ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనివివరములు | పోస్టులు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | టర్న్‌కాక్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |
| 2. | స్వీపరు | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |

సం/- **వి. అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - ఆత్మకూరు**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - క్రిష్ణాపురం

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.04/2024** **టెండరు ప్రకటన** తేది: **12-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, క్రిష్ణాపురం గ్రామ పంచాయతీ నందు 2024-2025 సం॥నకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 18-03-2024 న క్రిష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనివివరములు | పోస్టులు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | టర్న్‌కాక్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |

సం/- **సిహెచ్. కెజియారాణి, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - క్రిష్ణాపురం**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - బద్దిపూడి

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.02/2024** **టెండరు ప్రకటన** తేది: **12-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, బద్దిపూడి గ్రామ పంచాయతీ నందు 2024-2025 సం॥నకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 18-03-2024 న బద్దిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనివివరములు | పోస్టులు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | టర్న్‌కాక్ | 1 | 01.04.2024 నుండి 31.03.2025 వరకు | రూ.100/- |

సం/- **సిహెచ్. కెజియారాణి, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - బద్దిపూడి.**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - కరేడు

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**ఆర్.ఓ.సి.నెం.120/2023-24** **టెండరు ప్రకటన** తేది: **13-03-2024**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, కరేడు గ్రామ పంచాయతీ నందు ఒక సంవత్సర కాలమునకు అనగా తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ దిగువ చూపిన షెడ్యూలు ప్రకారము సీలు వేసిన టెండర్లు తేది: 18-03-2024 ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి గారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని నిర్వహించబడును. అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరులో పాల్గొను వారు నిర్ణయించబడిన దరావత్తు చెల్లించి, రసీదు పొంది టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరాలు | సంఖ్య | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు పద్ధతిపై స్వీపర్లుగా పనిచేయుటకు | 15 మంది ఒక్కొక్కరికి | రూ. 100 |
| 2 | కాంట్రాక్టు పద్ధతిపై శానిటరీ మేస్త్రీగా పనిచేయుటకు | 1 | రూ. 100 |
| 3 | కాంట్రాక్టు పద్ధతిపై టర్న్‌కాక్‌గా పనిచేయుటకు | 5 | రూ. 100 |
| 4 | కాంట్రాక్టు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు | 2 | రూ. 100 |
| 8 | కాంట్రాక్టు పద్ధతిపై చెత్త తోలుటకు ట్రాక్టరు డ్రైవర్‌గా పనిచేయుటకు | 1 | రూ. 100 |

**నిబంధనలు :-** 1. పై తెలిపిన పనులు చేయుటకు అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చేయబడును. 3. పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీకి కలదు. 4. కాంట్రాక్టు ఒక సం॥ కాలము మాత్రము. 5. కాంట్రాక్టర్లను గ్రామ పంచాయతీ సిబ్బందిగా పరిగణించబడరు.

సం/- **కె.యస్. చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ కార్యాలయము - కరేడు.**

## కార్యకర్తలతో సమావేశం

**ప్రజాశక్తి-ఉదయగిరి**

ఈనెల 16న కొండాపురం మండలం, సాయి పేట నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి ముఖ్య నేతలను ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ టిడిపి కన్వీనర్ బయన్నతో కలిసి వారి నివాసాలకు వెళ్లి కలిశారు. 16వ తేదీ నుండి కొండాపురం మండలం, సాయి పేట నుండి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నట్లు ఆ కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని ఆహ్వానించి తెలుగుదేశం విజయానికి కావాల్సిన వ్యూహాలను నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రియాజ్ మాజీ సొసైటీ ఛైర్మన్ గడ్డం శ్రీనివాసులు రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, మా బాషా, ఘన మేస్త్రి జాబర్ ముదీన్, ఎస్.కె కాలేషా, వెంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాశక్తి-కావలి :** తెనాలికి చెందిన గీతాంజలి గురించి కొందరు మగాళ్లకు తప్పుగా కనిపించి, సోషల్ మీడియాల్లో " నోటితో చెప్పలేని - అక్షరాల్లో రాయలేని " మాటలతో చేసిన ట్రోలింగ్ ఆమె సున్నిత హృదయాన్ని ఆత్మహత్యకు ప్రేరేపించిందని, అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు చాకలకొండ శారద కోరారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా , చేసే మంచిపనుల వలన లబ్ధి పొందిన ఎవరైనా తమ సంతోషాన్ని వ్యక్తం చేసుకోవడం సహజమన్నారు. ఆత్మ హత్యకుప్రేపించిన సెక్షన్ ప్రకారం అరెస్టుచేసి కఠినంగా శిక్షించి , మరో మహిళకు ఇలాంటి అన్యాయం జరగ కుండా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఇంటికీ నీటి సరఫరా

**ప్రజాశక్తి-ఉదయగిరి**

సిపిఎం పోరాట ఫలితంగా లింగంపల్లి బిజ్జంపల్లి గ్రామాల ప్రతింటికి ట్రాక్టర్ తో తాగునీరును ఎంపిటిసి కాకు విజయ సరఫరా చేశారు. గురువారం మండల పరిధిలోని బండగాని పల్లి పంచాయతీలో తాగునీరు తో అల్లాడుతున్న గ్రామాలకు ప్రజలకు, విద్యార్థులకు ఎంపిటిసి తాగునీరు అందజేశారు. సిపిఎం పోరాటంకు సహరించిన నెలరోజుల నుంచి మంచి నీటికి అల్లాడుతున్న లింగంపల్లి, బిజ్జంపల్లి గ్రామల ప్రజలకు స్థానిక నాయకులు సొంత నిధులతో మంచి నీటిని అందించి వారి దాహార్తిని తీర్చిన అమ్మవరం బలరామిరెడ్డి, కొండ రాజా రెడ్డి, బసిరెడ్డి తిరుపతిరెడ్డి, సిపిఎం ఎంపిటిసి కాకు విజయ, నాయబ్ రసూల్, ఫరిధ్ బాషా, ఇస్మాయల్ బాలకృష్ణా సహకారంతో గ్రామాల ప్రజలకు విద్యార్థులకు మంచినీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

# కొనసాగిన మహిళా క్రీడా పోటీలు

**ప్రజాశక్తి-నెల్లూరు**

స్థానిక ఎన్‌జిఒ అసోసియేషన్ భవన్ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా ఆటల పోటీలు రెండో రోజు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలకు జిల్లా మహిళా విభాగం ఛైర్‌పర్సన్ కన్వీనర్ యు.చిన్నమ్మ, ఎవిఎస్ శారదలు అధ్యక్షతవహించారు. మహిళా ఆటల పోటీలను జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ,ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి. వెంకటేశ్వర్లు , ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం వైస్ చైర్ పర్సన్ కే స్వర్ణలతలు జెండా ఊపి ఆటల పోటీలను ప్రారంభించారు. లెమన్ అండ్. స్పూన్ ,టెన్నీ కాయిట్,స్కిప్పింగ్ ,రాంప్ వాక్,టగ్ ఆఫ్ వార్ ఆటల పోటీలు నిర్వహించారు. ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకట స్వామి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అసోసియేట్అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకష్ణ, ఉపా ధ్యక్షులు ఈదూరు కరుణమ్మ,కష్ణ కుమార్,మధు, సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,ఈదూరు విజయ్ కుమార్ ,కడెం రాజేంద్ర ప్రసాద్, నగరఅధ్యక్షులు చిలక రామకష్ణా రెడ్డి,కార్యదర్శి మార్కం డేయులు తదితరులు ఉన్నారు.

# సోమిశెట్టి మోహన్‌రావు దేహ సమర్పణ

**ప్రజాశక్తి-నెల్లూరు** :జన విజ్ఞాన వేదికలో చురుగ్గా శ్రమించిన సోమిశెట్టి మోహనరావు దేహ సమర్పణ కార్యక్రమాన్ని ఆయన కుమార్తెల అంగీకారంతో బుధవారం చేశారు. ఎన్‌టిఆర్ నగర్ నివాసి మోహన్‌రావు వ్యాధితో మంగళవారం మృతి చెందారు. అదే రోజు నేత్ర సమర్పకుల ప్రచారకులు మంచికలపాటి బాలాజీ, జన విజ్ఞాన వేదిక, "పినాకిని" దేహ సమర్పణలకు సంస్థ పిలుపుతో నేత్ర సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పక్క రోజు "పినాకిని" ద్వారా మోహన్ రావు దేహ సమర్పణ కార్యక్రమం నారాయణ వైద్య కళాశాలకు సాగింది. ఈ కార్యక్రమం మోహనరావు కోరిక మేరకు ఆయన కుమార్తెలు సోమిశెట్టి మోహిత, చైతన్యలు దేహసమర్పణ కార్యక్రమం నిర్వహించారు. "పినాకిని" సభ్యులు యంత్రపాటి సుబ్బారావు( బి ప్లస్) కి ఈ దేహ సమర్పణ కోరిక సంగతి తెలిసింది. అందుకని మరణ సమాచారం తో పాటు వారిదేహ సమర్పణకు సంతానం సుముఖంగా ఉన్నట్టు తెలిపి, వారితో మాట్లాడే వీలు కల్పించారు. పినాకిని వారితో మాట్లాడటంతో ఈ దేహ సమర్పణం కార్యక్రమం పూర్తి చేశారు. వైద్య కళాశాల పక్షాన పాలనాధికారి వైద్యులు సందేశ్ రాయకర్, మానవ శరీర నిర్మాణ శాస్త్ర విభాగపు సిబ్బంది అలగల వెంకటరమణయ్య, జీ. వంశీకష్ణ దేహాన్ని కళాశాలకు తరలించడంలో తోడ్పడగా వ్యవహరించగా ఆ విభాగపు ప్రధానాచార్యులు కసుకుర్తి ఆశలత మోహన్ రావు దేహాన్ని స్వీకరించారు

# నామమాత్రంగా మండల పరిషత్ సమావేశం

**ప్రజాశక్తి - వలేటివారిపాలెం** :మూడు నెలలకోసారి జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా సాగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొనుగోటి మౌనిక అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖ అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు 21 మంది గ్రామ సర్పంచులకు గాను నలుగురే హాజరయ్యారు పది మంది ఎంపి టిసిలకు గానూ నలుగురు మాత్రమే హాజరయ్యారు కోరం లేక సుమారు గంటసేపు సమావేశం ప్రారంభం కాలేదు. అనంతరం



ప్రారంభమైంది. కీలకమైన ఇరిగేషన్ పంచాయతీరాజ్ అటవీశాఖ ఆర్ అండ్ బి రెవెన్యూ అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. దీంతో సమావేశం ముచ్చటగా 30 నిమిషాల్లోనే ముగించేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు నోరు మెదపలేదు. జడ్పిటిసి ఇంటూరి భారతి మాట్లా డుతూ అధికారులు ప్రజాప్ర తినిధులు సమన్వ యంతో మండలా భివద్ధికి కషి చేయాలన్నారు ఎంపీపీ పోనుగోటి మౌనిక జడ్పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ఎంపిటిసిలు చౌడ బోయినది చింతలపూడి రవీంద్ర స్వర్ణ నరసింహ సర్పంచులు అమరేశ్వరి ఇరపని సతీష్ వెంకటేశ్వర్లు అనిల్ వ్యవసాయ శాఖ అధికారి హేమంత భరత్ కుమార్ విద్యుత్ ఎఈ మధుబాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శిరీష ఉపాధి హామీ ఏపీవో ఉమా మహేష్ పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :** మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లెపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు ఫణి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడు కలకు ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయులు రావినూతల సాయి ప్రసాద్ హాజ రయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళలు బాగా చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. దేశం మహిళా సాధికారతను సాధించి ప్రపం చంలోనే అగ్రగా మి దేశంగా ఉండగలదని ప్రధానోపాధ్యాయులు సాయి ప్రసాద్ తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా చిన్న పల్లిపాలెం ఉన్నత పాఠశాలలో పనిచేసే జీవ శాస్త్ర ఉపాధ్యాయని సులోచనమ్మ, తెలుగు ఉపాధ్యాయిని వాణి, ఆఫీస్ అసిస్టెంట్ సరస్వ తిలను ఘనంగా సన్మానించారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఫణికుమార్, శ్రీనివాస ప్రసాద్, రేవతి, మోహన్ ఉన్నారు.

## టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి

**ప్రజాశక్తి-కావలి**

కావలిలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని, వస్త్ర వ్యాపార కేంద్రంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని టీడీపీ - బీజేపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గురువారం తెలిపారు. నాల్గవ రోజు ప్రచారంలోభాగంగా అరుణోదయ, శుభోదయ, నవోదయ క్లాత్ మార్కెట్‌లలో కావ్య క్రిష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతోవస్త్రవ్యాపారులు, కార్మికులు స్వాగతించారు.

## ఆర్ఎస్ఆర్‌లో టెక్నోపల్స్ 2కె24

**ప్రజాశక్తి-బిట్రగుంట**

బోగోలు మండలం, కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 28వ తేదీన టెక్నోపల్స్ 2కె 24 టెక్నికల్ ప్రోగ్రాం పోస్టరును విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్ పో వంటి టెక్నికల్ కార్యక్రమాలను జాతీయస్థాయిలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకత, షార్ప్ నెస్, విశ్లేషణ వంటి గుణాలను వెలుపులకు తీయుటకు ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు. కార్యక్రమంలో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి, కన్వీనర్ డాక్టర్ ఎన్ కృష్ణచైతన్య, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లు వి.సునీల్ రెడ్డి, పివి రామకుమార్, ప్రసాద్ రెడ్డి, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితురాలికి చేయూత

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణం వైకుంఠపురంలో మూడు నెలల క్రితం ఆటో ప్రమాదంలో గాయపడి ఇంటికే పరిమితమైన వృద్ధురాలు షేక్. షాదాదికి కావలి పట్టణానికి చెందిన చిన్నారి జి. హిమశ్రీ వాళ్ల నాన్న జి.విద్యాసాగర్ గురువారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థా పక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు అడ్వకేట్ మల్లి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

## బిట్రగుంటలో ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి-బిట్రగుంట**

తెలుగుదేశం పార్టీ కావలి ఇన్‌ఛార్జి కావ్య కృష్ణారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని బోగోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశ్వనాథరావుపేట పంచాయతీకి సంబంధించిన కార్యకర్తల నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కావ్య కృష్ణ సోదరుడు వేణుగోపాల్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు..విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న బిట్రగుంట రైల్వే లోకో షెడ్ స్థానంలో రైల్వే చిన్న కర్మాగారాన్ని నిర్మించేందుకు కృషి చేస్తారని మాటిచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లేళ్ల పల్లి సుధీర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు తోట ప్రసాద్, ద న్యాసి శ్రీధర్ ,ఎల్ కిషోర్ బాబు, పొట్టేళ్ల హరిబాబు, మహమ్మద్ బాషా, సన్నగిరి వెంకట్రావు, వార్డు సభ్యులు చిలక జయరాం, విశ్వనాథరావుపేట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనం అభ్యర్థిత్వంతో నాయకుల సంబరాలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిత్వం ఆనం రామనారాయణ రెడ్డిని అధికారికంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో గురువారం ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ ఆర్ సెంటర్లో భారీగా బాణా సంచా పేల్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఆనం రాక తమకు చాలా ఆనందంగా ఉందని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సంబరాలలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి , అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి , కేత విజయభాస్కర్ రెడ్డి , మూడో వార్డు కౌన్సిలర్ గౌస్ బాషా ,20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి , పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , బిజెపి నాయకులు కరటంపాటి సుధాకర్ , మీరా మొహిద్దిన్, గోరి షబ్బీర్, విజయ నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్** :జిల్లా కేంద్రంలోని జనసేన కార్యాలయంలో గురువారం ఆ పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. నగర పార్టీ అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడారు. జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా పనిచేస్తా మని తెలిపారు. కోవూరు సమన్వయకర్త చప్పిడి శ్రీనివాసులు రెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్ అలియా ,సర్వేపల్లి నాయకులు బోనుబోయిన ప్రసాద్ , నగర ప్రధాన కార్యదర్శి అజయ్ బాబు శనివారపు , జనసేన డివిజన్ ఇంచార్జులు భీమ య్య ,షకీర్ , సత్య , సాయిబాబా , లాలూ , బత్తుల శ్రీకాంత్ , శ్రీమంతుల కిషోర్ , కనగలూరు సురేష్ , గుత్తి శ్రీకాంత్, అమీర్జాన్ , ఆనంద్ , శ్రీనివాసులు నాయుడు నగర నాయకులు కార్తీక్ , శేషయ్య , హర్ష పాల్గొన్నారు.



ఉదయగిరిలో..

..**ప్రజాశక్తి-ఉదయగిరి**

జనసేనపార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దర్గా సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అనంతరం జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానుల తో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**ప్రజాశక్తి-కావలి**

జనసేన పార్టీ మార్చి 14, 2014న కొణిదల పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రారంభించడం జరిగింది. 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కావలి జనసేన పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యం లో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించి, తదుపరి కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుధీర్, పోబ్బా సాయి, శ్రీనాథ్, తదితర నాయకులు పాల్గొన్నారు.